Approved by the Text Book-Committee, Madras.

భారతపుత్రులు


(మొదటి భాగము)

గ్రంథకర్త:

కాపమంచి కొండలరావు బి. ఎ.,

అసిస్టెంటు మునిసిపల్ హైస్కూల్,

బెజవాడ.



పబ్లిషర్సు:

మారుతి రాం అండ్ కో.,

ఎడ్యుకేషనల్ పబ్లిషర్సు అండ్ బుక్కు-సెల్లర్సు,

బెజవాడ.

1931

[వెల 0-8-0

భారత పుత్రులు

[illegible]

[illegible]

K. KONDAL RAO, B.A.,
Asst. Municipal High School, Bezwada.



[illegible]

[illegible] అండ్ కో.,

[illegible]

[illegible]

1930

విషయసూచిక

				పేజీలు.
1.	గౌతమ బుద్ధుఁడు.	...	...	1
2.	అశోక చక్రవర్తి.	...	...	12
3.	గురునానక్.	...	...	21
4.	రాజరాజనరేంద్రుఁడు.	...	...	32
5.	రాయనమంత్రిభాస్కరుఁడు.		...	37
6.	తానీషా.	...	...	43
7.	రామదాసు.	...	...	52
8.	విక్రమార్కుఁడు.	...	...	63
9.	హర్షవర్ధనుఁడు.	...	...	70





భారతపుత్రులు.

(మొదటి భాగము)

1. గౌతమబుద్ధుఁడు.

తొల్లి భరతఖండమున, ఆర్యానార్యభేదముల నడుగంటఁజేసి, జనులలో నైక్యభావమునుఁగూర్చి, అహింసాధర్మమును స్థాపించి, సర్వసమత్వమును జాటి, ప్రజలను సత్యసంధులుగను, కరుణానిరతులుగను, ధర్మమూర్తులుగను, శాంతగుణపరిధానులుగను నొనర్చి, భాసిల్లినది బౌద్ధమతము. ఈమతము భరతఖండమున వేయిసంవత్సరములవఱకు నభివృద్ధిఁ బొంది, యనేక భూపాలురకభిమానమతమై, ప్రపంచమునకెల్ల నాయకమణియై, ఆధ్యాత్మిక తేజోవిరాజితమై, పుణ్యభూమియై, విలసిల్లు నార్యావర్తమునకఖండవైభవము గూర్చినది. ఈ బౌద్ధమతమును స్థాపించిన మహాత్ముఁడు గౌతమబుద్ధుఁడు. బుద్ధునిచే స్థాపింపఁబడినదగుటచేతనే దీనికి బౌద్ధమతమను పేరు గలిగినది.

గంగాదివ్యవాహిని యుపనదియగు రోహిణీనదీతీరమున కపిలవస్తునగరము శాక్యులను నొకతెగ క్షత్రియకులమున జన్మించిన శుద్ధోదననృపాలునకు రాజధానీనగరమైయుండెను. బుద్ధుఁడీశుద్ధోదనభూపాలపుత్రునకు మాయాదేవియందు క్రీ. పూ. 623 సంవత్సరము జననమందెను. శుద్ధోదనునకు మాయాదేవియు, గౌతమియు నను నిరువురు భార్యలుగలరు. మాయాదేవి పరిపూర్ణగర్భవతియై ప్రసవించుటకుఁ బుట్టినింటికిఁ బోవుచు, మార్గమధ్యమున లుంబినియను వనంబున బుద్ధునిఁ గని, మృతినందెను. గౌతమియే బుద్ధుని సతిగారాబంబునఁ బెంచెను. ఈ బుద్ధునకు—శాక్యుఁడనియు, శాక్యసింహుఁడనియు, శాక్యవంశమునకు గౌతమవంశమని పేరుండుటచే గౌతముఁడనియుఁ గూడ నామాంతరములుండెను. ఈతనికి బాల్యమునఁ బెట్టినపేరు "సర్వార్థసిద్ధుఁడు." చిన్నతనంబున నీతఁడు తోడిబాలురతో వినోదార్థము క్రీడలకుఁబోవుచుఁ గాలముగడపక యెప్పుడును నేదియో యాలోచించుచుండెడివాఁడు. సౌఖ్యభోగములయందుఁ దనచిత్తమును బ్రవేశపెట్టలేదు. క్షత్రియోచితమగు శస్త్రాస్త్రవిద్యలఁ గఱచుటకిష్టములేకుండెను. ముఖమునందుఁ బొడఁగట్టుచున్న వైరాగ్యలక్షణములఁ దిలకించి యొక యోగీంద్రుఁడీతఁడు "సన్న్యాసియై లోకమునుద్ధరించు" నని శుద్ధోదనునితో వచించెను.

సిద్ధార్థుఁడు రాజ్యభోగపరాఙ్ముఖుఁడై యుండుటఁ గాంచి, శుద్ధోదనుఁడు మిగుల విచారించి, యాతనిచిత్తము నైహికసుఖములందుఁ బ్రవేశపెట్టుటకుఁ దగినప్రయత్నములు

చేయుచుండెను. కుమారుఁడు నివసించుటకు దివ్యమందిరము లును—విహరించుటకు మనోహరములైన వనంబులను నేర్పా టుచేసెను. ఇంతియేగాక—పరిణయమొనర్చినచోఁ గుమా రుని వైరాగ్యము పెడత్రోవఁబట్టునని యూహించి, యాత నికి "యశోధర" యను లావణ్యవతినిఁ బెండ్లిఁజేసెను. కాని, యిట్టివేనియు సిద్ధార్థునిచిత్తమును జలింపఁజేయఁజాలకుండెను.

బుద్ధుఁడు మహాకరుణాసాగరుఁడు. సర్వభూతదయా ళుఁడు. ఏప్రాణియైనను హింసఁబొందుచుండఁగాఁ జూచినచో, నాబాధ తనకుఁగలిగినట్లుగనే చింతించువాఁడు. బాల్యమున నీతఁడొకనాఁడు దేవదత్తుఁడను మిత్రునితో—వనంబున విహా రార్థమరిగెను. ఆసమయమున దేవదత్తుఁడు—మింటఁబోవు చున్న యొకపక్షినిఁ దనశరముచే నేలఁబడఁగొట్టెను. శరప్రహా రమున నేలఁబడిన పక్షింజూచినయంతనే గౌతముని హృద యము చింతాపూరితమయ్యెను. అతఁడు—గిలగిలఁదన్నుకొను చున్న పక్షిం జేరి, దానిశరీరమున నాటుకొన్న శరమును మెల్లగదీసి, వివిధోపచారంబులొనర్చి, యెట్టకే దానిజీవములఁ గాపాడెను. ఇయ్యదిచూచి దేవదత్తుఁడును—తక్కిన సేవకు లును మిగుల నద్భుతమంది యాతని కారుణ్యభావమును శ్లాఘించిరి.

గౌతమునకు రాహులుఁడను నొక కుమారుఁడు జనిం చెను. అతఁడు తన కార్యదీక్ష—జగద్రక్షణ పారీణత— వైరాగ్యగరిమ—భూతదయాపరత్వమును బ్రకటించి, జగ త్కల్యాణ మహోత్సవమునఁ బొంగుసమయము తటస్థించెను.

ఒక్కనాఁడా బుద్ధుఁడు కపిలవస్తునగరి వైభవంబును తిలకించుచు సంచరించుచుండెను. ఒకచోట మృత్యుదశకు సిద్ధముగా నుండి బాధపడుచున్న వ్యాధిపీడితుని, మఱియొకచోట శుష్కించిన శరీరముతో నడువఁజాలక యాతనయందున్న యొక వృద్ధుని, వేఱొకప్రదేశమున శోకించుచున్న బంధువులచేఁ జుట్టుకొనఁబడి—స్మశానవాటికకుఁ గొనిపోఁబడుచున్న యొక మృతదేహమును నాతఁడు చూచెను. వీనినన్నిటిని జూచినయంతనే సిద్ధార్థుని హృదయము విషాదపూరితమయ్యెను. కన్నులవెంట జలము ప్రవాహమయ్యెను. దేహమస్థిరమనియు, భాగ్యభోగములు జలబుద్బుదంబులనియు, నాతఁడు గ్రహించెను. అంతకుమున్నె వైరాగ్యచిత్తమునను్న యాతనికిప్పుడు వైరాగ్యము మఱింత హెచ్చెను. రోగమరణరహితమగు నిర్వాణపదమునకు మార్గమన్వేషించి, లోకమునుద్ధరింపవలయునని యాతఁడు తలంచెను. వెంటనే యాతఁడు గృహంబునకు మరలిపోయి, జనులకు దుఃఖమొదవకుండఁ జేయు మార్గమేదియని యాలోచింపసాగెను. కాని సంసారబంధమునఁ జిక్కుకొనియుండి, నిర్వాణపద పథంబునరయుట సాధ్యముగాదనియు, సంసారబంధమునుండి తొలఁగఁబడి కేవలము విరాగియై యట్టిమార్గము నరయవలయుననియు నాతఁడు నిశ్చయించెను.

అర్ధరాత్రియయ్యెను. జగంబెల్ల నంధకారముచే నావరింపఁబడియుండెను. అట్టిసమయమున గౌతముఁడు—తనకు విశ్వాసపాత్రుఁడైన ఛన్నుఁడను సారథిని రథంబాయత్తి

పఱచి సౌధముముందు నిలుపుమని యాజ్ఞాపించెను. ఛన్నుఁడు రథముదెచ్చి వాకిటనిలిపెను. అంతట సిద్ధార్థుఁడు భార్యా పుత్రుల నొక్కసారి చూచిపోవలయునని యంతఃపురమును బ్రవేశించెను. సుకుమార శరీరయగు, యశోధర—కుమార సహితయై పర్యంకముపై నొడలుమఱచి నిద్రించుచుండెను. అతఁడు యశోధరనుద్దేశించి తనలో "సతీమణీ! అగ్నిహోత్రునిసాక్షిగఁ గైకొన్ననిన్ను నేను నేడు పరిత్యజించుచున్నాను. ఇట్లొనర్చినందులకు సిద్ధార్థుఁడు కృపాహీనుఁడని తలంపవలదు. కఠినచేతస్కుఁడని దూషింపవలదు. మానవాళి దుఃఖములఁజూడ నాశరీరము కంపమెత్తుచున్నది. లోకకల్యాణమునకై పాటుపడి, కృతార్థుఁడనుగాఁదలంచి సన్న్యాసినగుచుంటి, ఇఁకనీవు తనయుఁడగు రాహులునిఁజూచుకొని నాయెడబాటునఁగలుగు దుఃఖమును మఱచిపొమ్ము. పరమేశ్వరానుగ్రహమున్నచో మరల నిన్నుఁజూచెదఁగాక" యని పలికి, రాహులునొకసారి ముద్దాడిపోవఁదలంచెను. కాని, యశోధర గాని, యచ్చటనున్న తక్కినవారుగాని మేల్కొనిన పోఁదన ప్రయాణమునకు భంగము గలుగునని, మోహానురాగలతలను ద్రెంచివేసి, హృదయమును పాషాణతుల్యముగఁ జేసికొని, యంతఃపురము విడిచి యీవలకువచ్చి రథంబెక్కెను.

రథము కొంతదూరమేగునప్పటికి దెల్లవారెను. గౌతముఁడు ఛన్నునితో రథమును నగరమునకు దీసికొనిపొమ్మని చెప్పెను. ఛన్నుఁడు సిద్ధార్థుని యుద్దేశమెఱింగి "శుద్ధోదన కుమారా! నీవులేని యీరథముతో నేను నగరమెట్లు ప్రవే

హింతును! కుమారుఁ డేడనియడుగు నీతల్లిదండ్రులకుఁ— ప్రాణేశ్వరుఁ డేడని ప్రశ్నించు సాధ్వీశిరోమణియగు యశోధరాదేవికిని నేనేమని చెప్పుదును. ప్రజలకేమని తెల్పుదును! నిన్ను విడనాడిపోవుటకు నాచిత్తము సమ్మతింపకయున్నది. నన్నుఁ గూడ నీవెంటఁ గొనిపొమ్ము. నీయడుగులఁ గొలుచుచుండెద" అని కన్నీరు విడుచుచుఁ బలికెను. సిద్ధార్థుఁడు—ఛన్నకు—తగు వాక్యములఁ బలికి ధైర్యచిత్తునిఁ జేసి కపిలవస్తునగరంబునకుఁ బంపివేసెను. తరువాత నాతఁడు—శిరము ముండనము జేయించుకొని, కాషాయాంబరముల ధరించి తత్త్వాన్వేషణతత్పరుఁడై బయలుదేరెను. కాలమునకప్పటికి ముప్పదేండ్ల వయస్సుండెను. అతఁడు పలుతావులఁ జరించెను. వేదశాస్త్రాదిగ్రంథముల నవలోకించెను. నిద్రాహారములమాని, కఠిననిష్ఠలఁ బూని కొంతకాలము తపస్సుఁ జేసెను. కాని, యింతటను నాతనికి నిర్వాణపదమార్గము దొరకలేదు. తుదకాతఁడు గయాక్షేత్రమునకుఁ బోయి నదీతీరమున నొకయశ్వత్థమహీజముక్రింద నాసీనుఁడై యిరువది యెనిమిది దినములు నిశ్చలచిత్తుఁడై యాలోచించెను. ఇచ్చట నాతనియాలోచన ఫలించెను "సత్యవాక్యనిష్ఠ, పవిత్రజీవనము—నీతివర్తనము—అహింస—సకలభూతదయయు; మోక్షమునకు మార్గమని యాతఁడెఱింగెను. బౌద్ధమతాచారములివియే. ఈవిధముగా సఫలీకృతమనోరథుఁడైన సిద్ధార్థుఁడిప్పటినుండియే బుద్ధుఁడను నామము వహించి తనమతమును ప్రజలకు బోధింపఁ బ్రారంభించెను.

బుద్ధుఁడు మొట్టమొదట కాశీనగరంబుఁ బ్రవేశించి
తన నూతనమతముచ్చట బోధించెను. అనేకు లప్పుడ నాతని
మతము స్వీకరించి శిష్యులైరి. ఆశిష్యులతో నాతఁడు "బౌద్ధ
సంఘము"—నిర్మించి, కొందఱుశిష్యులను బౌద్ధమతబోధకై
యాయాప్రదేశములకుఁ బంపెను. బౌద్ధమతము నెమ్మదిగా
వ్యాపింపఁదొడఁగెను. కాశీనుండి బుద్ధుఁడు—మగధరాజ్య
మును బ్రవేశించి, యారాజ్యమునకు రాజధానియైన రాజ
గృహాపట్టణసమీపముననున్న యొకకొండపై వసించుచుం
డెను. ఇట్లుండ నొకదినముఁ గొందఱు గోపకులు మేకలమం
దలఁ దోలుకొని పోవుచుండిరి. అందొక మేకపిల్లకాలికేదో
దెబ్బతగులుటచే నడువలేక, మంది వెనుకఁబడుచుండుటచే గోప
కు లదలించుచుండిరి. బుద్ధుఁడా మేకపిల్లను జూచి మిగుల జాలి
బొంది, కడురయమున గోపకులఁ జేరి యామేకల నెచ్చటికిఁ
దోలుకొనిపోవుచున్నారని యడిగెను. "మగధ రాజ్యాధిపతి
యగు బింబిసారుఁడేదో యజ్ఞము సేయుచున్నాఁడనియు, నాయ
జ్ఞమునందీమేకలన్నియు నేఁడు వధింపఁబడుటకుఁ దీసికొనిపోవు
చుంటి"మనియు గోపకులాతనికిఁ బ్రత్యుత్తరమిచ్చిరి. యజ్ఞము
నందన్ని జీవములు బలిగా నర్పింపఁబడునవి వినినయంతనే
దయామయమగు బుద్ధుని హృదయము ఝల్లుమనెను. నడువ
లేక వెనుకఁబడుచున్న మేకపిల్ల నాతఁడు తన భుజముపై
నెక్కించుకొని యాగోపకులతో యజ్ఞశాలకుఁ బోయెను.
కాషాయవసనంబుల ధరించి, యపూర్వతేజమున విరాజిల్లు
బుద్ధునిఁ జూచి యందఱును నాశ్చర్యమందుచుండిరి. బింబిసార

నృపాలుఁడు యాగశాలయందుండెను. ఋత్విజులు మంత్రములు చదువుచుండిరి. హోమాగ్నిజ్వాలలు మింటికెగయుచుండెను. వధింపఁబడుటకు యజ్ఞపశువొక్కటి యూపస్తంభమునకుఁ గట్టఁబడియుండెను. దానిం జూచినయంతనే బుద్ధుఁడు కంపితశరీరుఁడై యజ్ఞవేదికపైకి లంఘించి "ప్రాణిహింస మహాపాపము. ఈజీవమును జంపవలదు" అని గంభీరస్వరముతోఁ బలికి, యచ్చటనున్న బింబిసారుని గాంచి "నృపాలా! అహింసయే పరమధర్మము. అదియే నిర్వాణపదమునకుఁ ద్రోవ—జీవముల వధించుటవలన భగవంతుఁడు కరుణింపఁడు. ఈఘోరకృత్యము సేయవలదు" అని చెప్పెను. బుద్ధుని పలుకులువిని యందఱును నాశ్చర్యమంది చూచుచుండిరి. జీవహింస మహాపాపమేయని యందఱికిఁ దోఁచెను. యూపస్తంభమునకుఁ గట్టబడిన పశువును ఋత్విజులు విడిచివేసి, జీవహింస వలదని యేకగ్రీవముగఁ బలికిరి. బింబిసారుఁడు గూడ నయ్యది దుష్కృత్యమని పరితాపమందెను. యాగము విరమింపఁబడెను. బింబిసారుఁడు—తన రాష్ట్రమున జీవహింస సేయరాదని వెంటనే చాటఁబంచెను.


బింబిసారుఁడు బుద్ధునిఁ జనమతమును మగధరాజ్యమున బోధించుట కనుమతించుటయేగాక, యాతఁడుగూడ బౌద్ధమతమును గైకొనెను. ఆనృపాలునకు బుద్ధునియందధిక భక్తి యొదవెను. అందుచే, బుద్ధుఁడు శిష్యులతో నివసించుటకు—రాజగృహపట్టణ సమీపమునన్నున్న వేణువనమూలని కానరపాలుఁడు దానమొసంగెను.

బింబిసారుడు బౌద్ధమతమును గ్రహించుటచే, మగధ రాజ్యమునందంతట నామతము మిగుల వ్యాప్తియయ్యెను. బుద్ధుడు బిక్షాటనము నొనర్చుచుఁ దనమతబోధ జేయుచుండెను. ఆతని బోధచే నాకర్షింపఁబడి యనేకులు బౌద్ధులైరి. కొలదికాలములోనే బుద్ధభగవానుని పవిత్రబోధలతలు భారతఖండమునందెల్లెడలఁ బ్రాకెను. పెక్కు స్థలములనుండి— జనులు గుంపులుగుంపులుగా వచ్చి వేణువనంబుననున్న యాతనిని జూచిపోవుచుండెడివారు. మగధరాజ్యము నందంతటను బౌద్ధమతవ్యాప్తియైనపిదప, నాబుద్ధుడు—తన మాతృభూమి యగు కపిలవస్తునగరంబునకేగెను. బుద్ధుని రాకఁగాంచిన యంతనే యతని జననీజనక భార్యాదులు మహానందాబ్ధినోలలాడిరి. బుద్ధుడు వారికిఁగూడ సద్ధర్మదీక్షనొసంగెను. బుద్ధుని బోధవిని యాతని భార్యయగు యశోధర సర్వసౌఖ్యముల వర్జించి సన్యాసినియయ్యెను. బౌద్ధమతమున స్త్రీలుగూడ సన్యసించు నాచారమున్నది. ఇంతయేల! ఆగౌతమబుద్ధుని బోధామృతప్రవాహమునఁబడి, బింబిసార నృపాలుని భార్యయు, నింకెందఱో యంతఃపుర కాంతలును భిక్షుణులైరి. బుద్ధుడు తన శిష్యులతో సమస్తప్రదేశములఁదిరిగి తన మతమును బాగుగ వ్యాపింపఁజేసెను. అనేక ప్రాంతములందు మతాభివృద్ధిసేయుటకు సద్ధర్మసంఘము లేర్పఱుపఁబడెను. బుద్ధుడు నలుబదియైదు సంవత్సరములు సంచారమొనర్చి తన మతము ప్రబలఁజేసెను. చిత్తశుద్ధి, యహింస, సత్ప్రవర్తనము, భూతదయయు నిర్వాణసాధనములనియు, వీనింబూనియుండువారికు

సుతశోకములతోఁ బనిలేదనియు, [illegible]ంబులఁ బూనియుండు వారుపూజ్యులనియు, నాతఁ డుపదేశించి జనులను సత్పథంబున బెట్టెను.

బుద్ధునకు ననుబదేండ్లు వచ్చెను. శరీరబలము తగ్గెను. తన్నింతో మహాగౌరవంబునఁ జూచుచుండిన బింబిసారనృపాలుఁడు దివి నలంకరించెను. బుద్ధునకు మరణకాలమాసన్నమగు టనియెఱింగి తనశిష్యుఁడగు నానందునిబిలిచి "ఆనందా! పరమేశ్వరుఁడు నాకొసఁగిన యాయువు నిండినది. ఇఁక నేను నిర్వాణపదమునకుఁ బోవుదును. మీరు నాయుపదేశము ననుసరించి చేయవలసిన కార్యములన్నియు జాగరూకతతోఁ జేయు" డని పలికెను. ఇట్లు చెప్పి మూఁడు దినములకే జనుల యజ్ఞానముఁ బాపి విజ్ఞానము బ్రసాదించుటకు జనించిన మహానుభావుఁడు; జగదుద్ధరణంబునకై యౌవనంబున రాజ్యభోగములను, [illegible]లను, నాలుబిడ్డలను త్యజించి, చీనిచీనాంబరములు విడిచి కాషాయవసనంబుల ధరించి, మాధూకరంబున జీవయాత్ర గడపుచు, దృణాంకురంబుల [illegible]యుంచుచు, సర[illegible]చు, నెండనక వాననక రేయింబగలు శీతవాతాతపంబుల [illegible] తనదివ్యమతమును బోధించుటకై చరించి కృతార్థుఁడైన యా యుత్కృష్టపురుషుఁడగు నా బుద్ధభగవానుఁడు కుశినగరంబున నస్తమించెను. అతనిశిష్యులు దుఃఖసముద్రమున మునిఁగిరి. వారా మహాత్ముని దివ్యశరీరమును బహుమానములచే సత్కరించి, చితిపైఁ బెట్టి తీసికొనిపోయి సుగంధద్రవ్యములతో దహించిరి. బుద్ధభగవానుని

యస్థులను శాఖలు పలుతావులకుఁగొనిపోయి — వానిపై స్తూ
పములు నిర్మి పూజింపఁబడెంగెరి. ఈయస్థులకై యూర్యాన
ర్థము ... యుద్ధములు కూడఁ జరిగినవి. బుద్ధుని దంత
మొకటి సింహళద్వీపమునకుఁ గొనిపోవుచుండఁగా, పథమధ్యం
బున నావోడ కృష్ణానదీముఖద్వారముననున్న నాగ...
నిక్కి ... పోవుచుండఁగా, నాదంతపు శిలలమాంధ్రదేశమున
మహా ... మునకు ... పించిరని చెప్పుదురు. బుద్ధుని శిల్ప
... మములందు శాతవాహనరాజులు నిర్మించిన స్తూపములు
యొక్క శిథిలములిప్పటికిని భట్టిప్రోలు, అమరావతీపట్టణము
లందు గలవు.



2. అశోకచక్రవర్తి.

భారతవర్షము పరిపాలించిన నరేశ్వరులలో నశోకు డగ్రగణ్యుడని చెప్పవచ్చును. భారతదేశ చరిత్రమునం దిట్టి శాంతగుణ ప్రధానుడు, ఇట్టి సుగుణాభ్యుదయుడగు మహారాజు నింకొక్కని జూడము. తండ్రియగు బిందుసారుడు మరణించినప్పుడశోకుడుజ్జయినీ ప్రాంతమునకు రాజప్రతినిధిగా నుండెను. బిందుసారుని మరణవార్త వినినయంతనే యాతడు మగధసింహాసన మాక్రమింప నెంచుకొని, రాజధానియగు పాటలీపుత్రమున కరిగెను. సింహాసనమును గూర్చి యాతనికిని—యాతనియగ్రజుడైన సుసీమునకును భయంకరయుద్ధము జరిగెను. సుసీముడు వీరస్వర్గమునందెను. అశోకుడు మగధరాజ్యసింహాసన మాక్రమించెను గాని, యేకారణము చేతనో నాలుగు సంవత్సరములవఱకును బట్టాభిషిక్తుడు కాలేదు.

అశోకుడు—సింహాసన మధిష్ఠించిన యెనిమిదవయేట కళింగరాజ్యముపై దండెత్తెను. కళింగరాజు మగధసామ్రాజ్యమునకు సామంతుడై యుండుటకు నిరాకరించుటయే యిందులకు గారణము. కళింగులకును మగధసైన్యములకును ప్రచండఖండనము జరిగెను. ఇందు కాళింగసైనికులు లక్షమంది వధింపబడిరి. కళింగరణరంగమున రుధిరస్రవంతి ప్రవహించెను. కళింగరాజ్యమంతయు దుఃఖారవములతో నిండిపోయెను. అశోకునకు గళింగరాజ్యము వశమైనది కాని, వా-

మహాసంగ్రామ మాతని చిత్తమును బూర్తిగ మార్చివేసినది. అంతమంది జనుల మరణమును, వారింగూర్చి పుత్రమిత్ర కళత్రబంధువుల శోకారావములను జూచునప్పటి కశోకుని చిత్తమున విషాదము జనించెను. రాజ్యతృష్ణచే మహాఘోర కార్య మొనర్చితినని యాతడు పశ్చాత్తాపమందెను. కళింగ యుద్ధము తరువాత నాతఁ డెప్పుడును యుద్ధము సేయలేదు. ఆతని మానసికస్ఫూర్తి మారినట్లు కళింగరాజ్యమున వేయించిన శాసనమువలనఁ దెలియుచున్నది. కళింగ సంగ్రామము తరువాత నాతని చిత్తము బౌద్ధమతధర్మపూరితమయ్యెను. బౌద్ధమతదీక్షఁ గైకొని యాతఁడా మతవ్యాప్తికై తన జీవితమంతయు ధారవోసెను. అశాశ్వతములగు రాజ్యభోగంబులందుఁ దన చిత్తమును బ్రవేశపెట్టక, వైరాగ్యమూని, కాషాయవసనంబులఁగట్టి, రాజఋషియై, సామ్రాజ్యపరిపాలన మొనర్చుచుండెను.

—: బౌద్ధమతవ్యాప్తి :—

బౌద్ధమతమును మిగుల వ్యాప్తిలోనికిఁ దెచ్చుటయే తనకుఁ బరమధర్మమని భావించిన యాయశోకచక్రవర్తి యామతాభివృద్ధికి మిగుల పాటుబడెను. రాజ్యముపైవచ్చు ధనమంతయు నందులకే వినియోగించెను. బౌద్ధమతధర్మములు సకలజనులకును దెలియుటకై శిలాఫలకములపై వ్రాయించి యనేక ప్రదేశములందు నిలిపెను. ఎంతయో ధనమువెచ్చించి రమణీయములగు స్తూపములు, మనోహరములగు విహారముల గట్టించెను. ఎన్నియోచోట్ల శిలాస్తంభముల నె[illegible]

మగధసామ్రాజ్యమునందు బౌద్ధమతము దినదినాభివృద్ధినందుచుండెను. అశోకుఁడు సంతృప్తి బొందలేదు. ప్రపంచమంతయు బౌద్ధమతములో నిండిపోవునట్లు చేయవలయునని యాతఁడు సంకల్పించి, యన్యదేశములందుఁగూడ నామతమును ప్రబలఁజేయుటకు యత్నింపసాగెను. చోళకేరళపాండ్యాంధ్రాది రాజ్యములందుఁగూడ నీమతమును విస్తరింపఁజేసెను. [illegible] గా మతప్రచారకులను ఆసియా, ఆఫ్రికా, యూరోపుఖండములకుఁగూడఁ బంపినట్లు తెలియుచున్నది. ఒక మతము నన్యదేశమున వ్యాపింపఁజేయుట సామాన్యమైన పనికాదు. మతప్రచారకులు మతగ్రంథములన్నియు నామూలాగ్రముగఁ జదివి [illegible], [illegible] తగిన వాక్చాతుర్యముగలవారై, కష్టములు వచ్చినను భరింపఁదగిన ధైర్యముగలవారై [illegible]శీలురై యుండవలయును. అశోకుఁడీవిషయములన్నియుఁ [illegible] నాలోచించి, యుక్తులైనవారికే మత[illegible]. సింహళమునకు నశోకుని తనయుఁడగు మహేంద్రుఁడు [illegible] సన్యాసులతో మతబోధకుఁడై పంపఁబడెను. కాశ్మీరగాంధారములకు మధ్యాంతికుఁడు; మహిషమండలమునకు మహాదేవుఁడు; కన్నడప్రాంతమునకు రక్షితుఁడు; మహారాష్ట్రదేశమునకు మహాధర్మరక్షితుఁడును— నశోకునిచే మతోపదేశకులుగఁ బంపఁబడిరి. అశోకుని తనయుఁడగు మహేంద్రుని బోధవిని సింహళద్వీపనృపాలుఁడయిన తిస్సరాజును నాతని ప్రజలును బౌద్ధమతమును గైకొనిరి. ఆ రాజు మతమును స్వీకరించుటయేగాక, తన జీవిత

వారు కేవలము బౌద్ధమతాభివృద్ధికి పాటుపడి, యెన్నియో నానా రామములను, స్తూపములు కట్టి మిగుల యశమందెను. మహేంద్రుఁడను వాఁడు అశోకుని పుత్రియగు సంఘమిత్రకూడ సింహళముకేగి బౌద్ధప్రబోధగావించుచు, సన్యాసినుల్గా నైరమతము నిర్మించెను. మహేంద్రుఁడు సంఘమిత్రలును, మఱికొందఱును సింహళమునందే మతప్రచారము సేయుచు నచ్చటనే నిర్వాణపదము జేరిరి. సింహళంబున [illegible] నేటికిని మహా[illegible]యుండేయున్నది.

బౌద్ధమతాభివృద్ధికై యశోకుఁ డప్పుడు తన రాజ్యమునందు [illegible] జరుపుచుండెడివాఁడు. [illegible] విదేశప్రదేశములనుండి బౌద్ధసన్యాసులు వచ్చుచుండెడివారు. బౌద్ధమతధర్మములు గాఢముగా [illegible] జరుగుచుండెను. అశోకుఁడు [illegible] ములను [illegible] జేసి, [illegible] యందు [illegible] మహామతములకు [illegible] డయ్యెను.

అశోకునకు—"ప్రియదర్శి" యను నామముకూడ గలదు. [illegible] క్షేత్రములన్నియు [illegible] మహాంధ[illegible] దేశ, [illegible] నాతఁడు, బుద్ధగయను [illegible] లుంబినీ వనంబును జూచి, బుద్ధుఁడు పుట్టిన చోట నొక స్తూపమును గట్టించి, [illegible] వాసులకు నూఱువేల సువర్ణములు దానమిచ్చెను. [illegible] దేశముల నశోకుఁడు [illegible] దూరప్రదేశములందు ధ్వజస్తంభములను [illegible] నాటించి వానిపై వ్రాయించెను. అందు లుంబినీవనమ

మగధసామ్రాజ్యమునందు బౌద్ధమతము దినదినాభివృద్ధినందు టతో అశోకుఁడు సంతృప్తిఁ బొందలేదు. ప్రపంచమంతయు బౌద్ధమతముతో నిండిపోవునట్లు చేయవలయునని యాతఁడు సంకల్పించి, యన్యదేశములందుఁగూడ నామతమును ప్రబలఁ జేయుటకు యత్నింపసాగెను. చోళకేరళ పుళిందాంధ్రాది రాజ్యములందుఁగూడ నీమతమును విస్తరింపఁజేసెను. అనేక బౌద్ధమతప్రచారకులను ఆసియా, ఆఫ్రికా, యూరపుఖండము లకుఁగూడఁ బంపినట్లు తెలియుచున్నది. ఒక మతము నన్య దేశమున స్థాపించుటయన్న సామాన్యమైన పనికాదు. మత ప్రచారకులు మతగ్రంథములన్నియు నామూలాగ్రముగఁ జది వినవారును, నితరుల నాకర్షింపఁదగిన వచోనైపుణ్యముగల వారును, ఎట్టికష్టములు గలిగినను భరింపఁదగిన ధైర్యముగల వారును నై త్యాగశీలురునై యుండవలయును. అశోకుఁ డీవిష యములన్నియు బాగుగ నాలోచించి, యట్టివారినే మత బోధకై పంపుచుండెడివాఁడు. సింహళమునకు నశోకుని తన యుఁడగు మహేంద్రుఁడు భిక్షువుల సన్యాసులతో మతబోధకై పంపఁబడెను. కాశ్మీరగాంధారములకు మధ్యాంతికుఁడు; మైసూరుమండలమునకు మహాదేవుఁడు; కన్నడప్రాంతము నకు రక్షితుఁడు; మహారాష్ట్రదేశమునకు మహాధర్మరక్షితుఁ డును— నశోకునిచే మతోపదేశకులుగఁ బంపఁబడిరి. అశో కుని తనయుఁడగు మహేంద్రుని బోధవిని సింహళద్వీపనృప లుఁడయిన తిస్సరాజును నాతని ప్రజలును బౌద్ధమతమును గైకొనిరి. ఆ రాజు మతమును స్వీకరించుటయేగాక, తన జీవిత

వంశము నామతాభివృద్ధికి ధారవోసి, యెన్నియో బౌద్ధా
రామములను, స్తూపములుగట్టి మిగుల యశమందెను. మహేం
ద్రునివెంట నశోకుని పుత్రికయగు సంఘమిత్రిగూడ సింహళ
మునకేగి మతప్రబోధగావించుచు, సన్యాసినులకై యొక
మఠము నిర్మించెను. మహేంద్రు సంఘమిత్రలును, మఱి
కొందఱును సింహళమునందే మతప్రచారము సేయుచు జీవ
యాత్ర గడపి నిర్వాణపదముఁ జేరిరి. సింహళంబున బౌద్ధ
మతము నేటికిని మహోన్నతదశయందేయున్నది.

బౌద్ధమతాభివృద్ధికై యశోకుఁ డప్పుడు తన రాజ
ధానియగు పాటలీపుత్రమున పరిషత్తులు జరుపుచుండెడివాఁడు.
ఆసభలకు నాతనిచే నాహ్వానింపఁబడి యనేకప్రదేశములనుండి
బౌద్ధసన్యాసులు వచ్చుచుండెడివారు. బౌద్ధమతధర్మములఁ
గాపాడుటకే యీమహాసభలు జరుపఁబడుచుండెను. అశోకుఁ
డీవిధమున ననేక ప్రయత్నములు జేసి, వసుంధరయందు బౌద్ధ
మత మొక మహామతముగఁ జేసి కృతార్థుఁడయ్యెను.

అశోకునకు—"ప్రియదాసి" యను నామముగూడఁ
గలదు. బౌద్ధక్షేత్రములన్నియు సందర్శించువాంఛతో బయలు
దేఱి, తొలుత నాతఁడు, బుద్ధభగవానుని జన్మస్థలమైన లంబినీ
వనంబును జూచి, బుద్ధునియందున్న భక్తిచే నచ్చట నొక
స్తూపమునుగట్టించి, యంప్రాంతవాసులకు నూఱువేల సువర్ణ
ముల దానమిచ్చెను. ఏయేప్రదేశముల నశోకుఁడు తీర్థసంచా
రమొనర్చెనో యాప్రదేశములందు ధ్వజస్తంభములనిలిపి శాస
నంగూర్చి వానిపై వ్రాయించెను. ఆతఁడు లంబినీవనము